క్లుప్తంగా

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే



ప్రారంభ వేడుకల్లో అధ్యాపకులు

రామగుండం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు కోలాహలంగా జరిగాయి. వేడుకలను ప్రిన్సిపాల్ చింతల మోహన్ అధ్యాపకుల బృందంతో కలిసి స్వాగతోపన్యాసంతో ప్రారంభించారు. అనంతరం జూనియర్లు, సీనియర్లు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు ఎమ్మెల్యే సోదరుడు అయోధ్యసింగ్‌ఠాకూర్ భోజనాలు ఏర్పాటు చేయించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ రమాదేవి, అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ, మార్కండేయ, రాజ్‌కుమార్, రాకేశ్, తిరుపతి, సరళ, మొగిలయ్య, మురళీమోహన్, శ్రావణి, శ్రీనివాస్, ఉమ, శ్వేత, విజయ్, స్వరూపరాణి పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు గురైతే సమాచారం ఇవ్వాలి

రామగుండం: అక్బర్‌నగర్‌లోని లిటిల్ సిటిజన్ హైస్కూల్ విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్‌టీజింగ్, లోన్‌యాప్స్, సైబర్ క్రైం తదితర అంశాలపై షీటీం ఇన్‌చార్జి ఎస్సై లావణ్య అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు గురైతే 63039 23700 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. షీటీం సభ్యులు మౌనిక, సురేశ్, పాఠశాల కరస్పాండెంట్ బోగె నాగరాజు, హెచ్‌ఎం కొమ్మిడి సమ్మిరెడ్డి, ఇన్‌చార్జి మహ్మద్ సలీం ఉన్నారు.

తరగతికి ఒక టీచర్‌ను కేటాయించాలి



ఉద్యోగ విరమణ వేడుకలో మురళీధర్‌గౌడ్

రామగుండం: ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని ప్రాథమిక పాఠశాలల హెడ్‌మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.మురళీధర్‌గౌడ్ అన్నారు. అబాది రామగుండంలోని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రాంపెల్లి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి శుక్రవారం అతిథిగా హాజరయ్యారు. అనంతరం శ్రీనివాస్‌ను సన్మానించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి, అత్తె రాజారం, తాళ్లపల్లి రమేశ్, కోట శ్రావణ్‌రెడ్డి, మల్లారెడ్డి, నూతి మల్లన్న, మధుసూదన్‌రెడ్డి, పులి శ్రీనివాస్‌రెడ్డి, సముద్రాల ప్రవీణ్, వెంకటస్వామి, రాచర్ల శ్రీనివాస్, మంజులత ఉన్నారు.

అభివృద్ధి నిధుల మంజూరుపై సంబరాలు

కాల్వశ్రీరాంపూర్: ఎమ్మెల్యే విజయరమణారావు హయాంలో అభివృద్ధి పనులు వేగంగ జరుగుతున్నాయని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన వారిని అధిక మెజార్టీ గెలిపించాలని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కోరారు. మండలంలోని కూనారం–పెద్దరాతుపల్లి గ్రామాలకు తారురోడ్డు నిర్మాణానికి రూ.10కోట్లు, తారుపల్లి–మీర్జంపేట గ్రామాల మధ్య నక్కల ఒర్రెపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.కోటిన్నర మంజూరవడంపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటానికి పెద్దరాతుపల్లి, కాల్వశ్రీరాంపూర్ గ్రామాల్లో శుక్రవారం క్షీరభిషేకం చేశారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ప్యాక్స్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు ఓకె గౌడ్, మాదాసు సతీశ్, మూడెత్తుల లింగయ్య పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి క్షేత్రాల సందర్శన

ధర్మారం: మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుచేసిన విత్తనోత్పత్తి క్షేత్రాలను మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. మండలంలోని దొంగతుర్తి, బొట్లవనపర్తి, గ్రామాల్లో సాగుచేసిన వరి, పెసర విత్తనోత్పత్తి క్షేత్రాలను తెలంగాణ రైతు విజ్ఞానకేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త రాజేందర్ ప్రసాద్ సందర్శించారు.

ఓదెలలో శాస్త్రవేత్తల పర్యటన

ఓదెల: మండలంలోని పొత్కపల్లి, శానగొండ గ్రామాల్లో శాస్త్రవేత్తల బృందం పంటల సాగును పరిశీలించింది. శుక్రవారం ఆయా గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు వరి, పెసర విత్తనాలను పంపిణీ చేశారు. క్షేత్ర సందర్శనలో రైతులకు విత్తనోత్పత్తిలో మెలకువలకు వివరించారు. కరీంనగర్ రైతు విజ్ఞానకేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ హరికృష్ణ, ఏఈవో మౌనిక ఏఈవోలు పాల్గొన్నారు.

చెత్త బయట పడేయొద్దు

• ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



కోల్‌సిటీ: ఆటో ట్రాలీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

కోల్‌సిటీ: ప్రజలు చెత్త బయట పడేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం కొత్తగా కొనుగోలు చేసిన ఏడు స్వచ్ఛ ఆటో ట్రాలీలను కమిషనర్ అరుణశ్రీతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.58లక్షలు వెచ్చించి కొత్తగా ఏడు ఆటోట్రాలీలను అధికారులు కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. నగరపాలక అడిషనల్ కమిషనర్ మారుతిప్రసాద్, ఈఈ పీవీ రామన్, అధికారులు పాల్గొన్నారు.

దుర్గానగర్‌లో 23 సీసీ కెమెరాల ఏర్పాటు

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దుర్గానగర్ లే–అవుట్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీ కెమెరాలతోపాటు ఆడియో సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గానగర్ లే–అవుట్ కాలనీ నగరానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. దుర్గానగర్ లేఅవుట్ కాలనీలో సేకరించిన విరాళాలతో 23 సీసీ కెమెరాలతోపాటు ఆడియో సిస్టమ్‌ను కూడా ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఏసీపీ రమేశ్, గౌరవ అధ్యక్షులు పీఎస్ అమరేందర్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తూముల రాజేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి జక్కుల నారాయణ, కోశాధికారి పోకల ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు పాలసాని శ్రీనివాస్, మంథని సంపత్, బాలసాని స్వామిగౌడ్, బంక రామస్వామి, తూముల అశోక్‌రావు, కొల్లూరి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, చలుకలపల్లి తిరుపతి, ఏతిరాజ్ సురేశ్ పటేల్, సంతోష్‌రావు పాల్గొన్నారు.

అకాడతో మానసిక స్థైర్యం

జ్యోతినగర్: అకాడతో మానసిక స్థైర్యం పెంపొందుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన శ్రీహనుమాన్ అకాడ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. హనుమాన్ అకాడ నిర్వాహకులు కంది నాగరాజు, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, హెచ్‌ఎం తిరుపతిగౌడ్, కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, మడిపల్లి మల్లేశ్, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆశావర్కర్లు

పాలకుర్తి: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్లు తమ డిమాండ్లు పరిష్కరించాలని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరిహారం

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ ఒకటో డివిజన్ పీకేరామయ్యకాలనీకి చెందిన కోగేశ్వర్ సునాని ఇటీవల ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో పాత బిల్డింగ్ కూలగొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కింద పడి మృతి చెందారు. సదరు కాంట్రాక్టర్‌తో ఎన్టీపీసీ అధికాలు కాంగ్రెస్ నాయకులు, జేఏసీ నాయకుల సమక్షంలో జరిగిన ఒప్పందం ప్రకారం సదరు కాంట్రాక్టర్ నుంచి రావాల్సిన పరిహారం కింద రూ.13.50లక్షల విలువ గల చెక్కును శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చేతుల మీదుగా అందజేశారు. కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, జిల్లా నాయకులు రమేశ్ పాల్గొన్నారు.



రామగుండం: కార్పొరేషన్ 26వ డివిజన్ స్థానిక రైల్వేస్టేషన్ ప్రధాన రహదారిలో డ్రైనేజీ నిర్మాణాన్ని అసంపూర్తి పనులతో రెండేళ్లుగా మధ్యలోనే వదిలిపెట్టారు. దీంతో డ్రైనేజీలో మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచి దోమలు, దుర్వాసనతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ క్షేత్ర పరిశీలన చేపట్టి అసంపూర్తి నిర్మాణ పనులను పూర్తి చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

ఉద్యోగం కాదు.. ఉపాధి కల్పించేలా ఎదగాలి



కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనర్లు, అకడమిక్ డైరెక్టర్

పెద్దపల్లిరూరల్: ఉన్నత విద్య చదివే విద్యార్థులు ఉద్యోగం కోసం కాకుండా ఓ కంపెనీని ఏర్పాటు చేసి 10మందికి ఉపాధి కల్పించేలా ఎదిగేలా ఆలోచించాలని, ఇందుకు ఎంఎస్ఎంఈ ద్వారా అవగాహ కార్యక్రమాలు నిర్వహిస్తామని ట్రినిటి ఇంజినీరింగ్ (అటానమస్) కాలేజీ అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. కాలేజీలో శుక్రవారం జిల్లాలోనే తొలి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రైనర్లు రామ్మోహన్‌రెడ్డి, దేవేందర్, రామకృష్ణ విద్యార్థులకు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ద్వారా ఫైనలియర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ మణిగణేశ్, ఏవో సురేశ్, రామ్మోహన్‌రెడ్డి, ఆర్‌అండ్‌డి కోఆర్డినేటర్ అశోక్, ప్రభాకర్, రమ్య, పాషా పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సత్కారం



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ జెడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేసి శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన వెంకటరాములును అధికారులు, నాయకులు సత్కరించారు. హెచ్‌ఎం రామగిరి సుదర్శనంతో పాటు నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, రవి, వెంకటేశ్, సంపత్, రాకేశ్ ఉన్నారు.

చదువుతో పాటు సామాజిక సేవ

పెద్దపల్లిరూరల్: ఉన్నత విద్య చదువుతూనే.. ఎన్‌సీసీ వలంటీర్లు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో ప్రభుత్వ బాలుర కాలేజీ విద్యార్థులు, గౌరెడ్డిపేటలో ప్రభుత్వ బాలికల కాలేజీ విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ శిబిరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నరహరి, ఎంపీవో ఫయాజ్, హెచ్‌ఎం భారతి, జీపీవో అంజలి, కార్యదర్శి తిరుపతి, అధ్యాపకులు అశోక్, అశ్విని, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకాలేజీలో ముందస్తు వేడుక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ముందస్తుగా జరుపుకున్నారు. 1969 సెప్టెంబర్ 24న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రారంభమైందని ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మురళి, నారాయణ, శ్రీలత, పురుషోత్తం, సునీత, తిరుపతి, మారుతి, అంజయ్య, సునీత ఉన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి



సన్మానిస్తున్న ఎంఈవో సరస్వతి

జూలపల్లి: ఉద్యోగులు విరమణ అనంతరం సామాజిక సేవలో ముందుండాలని మండల విద్యాధికారి సరస్వతి అన్నారు. మండలంలోని కాచాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు పబ్బా వెంకటనర్సయ్య ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను సన్మానించారు. మాజీ సర్పంచ్ ఎల్లయ్య, హెచ్‌ఎం దూస రమేశ్, ఆకుల రాజన్న, తునికి అశోక్, నాగరాజు, శ్రీనివాసచార్యులు, కలీం, హనుమయ్య, పద్మ, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు బేస్ ప్రాక్టీస్ ముఖ్యం

ఎలిగేడు: విద్యార్థులకు బేస్ ప్రాక్టీస్ ముఖ్యమని ఎస్‌సీఈఆర్‌టీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.రాజేశ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు నర్సాపూర్, రాములపల్లి, సుల్తాన్‌పూర్, ప్రభుత్వ పాఠశాల్లోని పలు కార్యక్రమాల పనితీరును శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజనం, ఐఎఫ్‌పీ పానల్స్ పనితీరును ఆయన పరిశీలించారు. ప్రతీ విద్యార్థి డిజిటల్ లెర్నింగ్ వైపు మొగ్గు చూపాలని సూచించారు. జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పీఎంసీ నరేంద్రచారి ఉన్నారు.

డప్పు కళాకారులకు దుస్తుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో డప్పు కళాకారులకు శుక్రవారం మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ తన తల్లిదండ్రులు లక్ష్మి–బుచ్చి లింగయ్య జ్ఞాపకార్థం దసరా పండుగ సందర్భంగా డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేశ్, నాయకులు నక్కల కొమురయ్య, పింగిలి మల్లారెడ్డి, సునీల్‌రావు, కూస సతీశ్, శ్రీకాంత్ ఉన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

గోదావరిఖనిటౌన్: రాష్ట్రంలో న్యాయవాదులపై వరుస దాడులను నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు శుక్రవారం న్యాయవాదులు గోదావరిఖని కోర్టు విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ నాయకులు గోపాల్‌రెడ్డి, కుమార్, శంకర్, శ్రీధర్, శోభ పాల్గొన్నారు.

కార్పొరేట్ సీసీవో జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ జీఎం డీవీ సుబ్రహ్మణ్యం ఈనెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న సందర్భంగా శుక్రవారం ఆయనను సన్మానించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ సన్మానించారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, క్వాలిటీ ఎస్ఓఎం బ్రహ్మాజీరావు, సుభాష్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

రామగిరి: సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసిన కార్పొరేట్ కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్ విభాగం జనరల్ మేనేజర్ డి.వి.సుబ్రహ్మణ్యం ఈనెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా శుక్రవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో సన్మానించారు. జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్ఓటూ జీఎం ఎం.రాంమోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి.ఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, జనార్ధనరెడ్డి, రాజారెడ్డి, బి.సుదర్శనం, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, శ్యామల, మేఘన, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించాలి



మాట్లాడుతున్న ప్రాజెక్టు అధికారి జనార్దన్

రామగిరి: ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, సక్రమంగా విధులు నిర్వహించాలని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్ సూచించారు. గైర్హాజరు ఉద్యోగులకు మండలంలోని సెంటినరికాలనీ సీఎస్‌పీవోఏ క్లబ్‌లో శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. 141 మంది ఉద్యోగులకు 75 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ క్రమశిక్షతో విధులకు హాజరై కుటుంబ పోషణను నిర్వర్తిస్తూ, సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గైర్హాజరు కౌన్సెలింగ్‌కు హాజరైన ఉద్యోగుల ప్రవర్తన భవిష్యత్‌లో మారకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డీవైపీఎం సునీల్‌ప్రసాద్, సీనియర్ పీవోలు పి.రాజేశం, రవిచంద్ర, సంక్షేమ అధికారి మధు, పిట్ సెక్రటరీలు గంగాధర్, శర్వాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న శంకర్, రజిత

రామగిరి: మంథని అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 కాంట్రాక్టు కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కార్యదర్శి జాగిరి రజిత అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. లాయర్ దంపతుల హత్య కేసులో జైలుకు వెళ్తారన్న భయంతో ఇష్టారీతిన మాట్లాడుతున్న పుట్ట మధు దుద్దిళ్ల కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. జిల్లా సెక్రటరీ కిరణ్‌రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ మల్లారెడ్డి, ఓసీపీ–1, 2, ఏపీఏ పిట్ సెక్రటరీలు శంకర్, రాజేశం, కృష్ణమూర్తి, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

సింగరేణిలో బీసీలంతా ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న సంఘం నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న బీసీ, ఓబీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండి ఒక తాటిపైకి రావాలని బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమేశ్ పిలుపునిచ్చారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం రామగుండం రీజియన్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ త్వరలోనే అన్ని ఏరియాల్లో పర్యటించి మైన్, ఏరియా కమిటీలను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు ప్రకాశ్, నరేంద్రబాబు, రామగుండం రీజియన్ నాయకులు శ్రీనివాస్, సాంబయ్య, సారంగపాణి, పోశయ్య, సాంబశివరావు, రమేశ్, సంపత్, తిరుపతి పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు



యూరియా కోసం క్యూలో ఉన్న రైతులు

ఎలిగేడు: ఎలిగేడు సహకార సంఘం కార్యాలయానికి యూరియా లోడ్ వస్తుందనే సమాచారంతో సహకార సంఘం పరిధిలోని రైతులు ఉదయాన్నే కార్యాలయానికి చేరుకున్నారు. వరి చివరి దశలో యూరియా చల్లే సమయం దాటుతుండటంతో యూరియా దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం చొరవ తీసుకుని రైతులకు సకాలంలో యూరియా అందించాలని కోరారు. కాగా సహకార సంఘంలో రైతులకు 450 యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు ఏవో ఉమాపతి పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సుల్తానాబాద్ హాస్టల్‌లో జిల్లా అధికారి బస

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహాన్ని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మండల రవీందర్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహ రికార్డులను పరిశీలించారు. ఏఎస్‌డబ్ల్యూ వెంకటస్వామి, హెచ్‌డబ్ల్యూవో అంజయ్య పాల్గొన్నారు.

• కాసులపల్లిలో ఉచిత వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు సేవలందించారు. ఈసీజీ పరీక్షలు చేశారు. గ్రామానికి చెందిన 120మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యదర్శి అహ్మద్‌పాషా షేక్, గుర్రం కిరణ్, కోట కరుణాకర్, హరీశ్, శ్రీనివాస్ ఉన్నారు.

• హన్మంతునిపేటలో కూరగాయల విక్రయకేంద్రం ఏర్పాటు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామస్తులకు కూరగాయలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన విక్రయకేంద్రాన్ని మాజీ సర్పంచ్ తీగల సదయ్య, బయ్య కొమురయ్య శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు కావడంతో సంతోషంగా ఉందని స్థానికులు తెలిపారు.

• పంటల్లో తెగులు, పురుగు మందులపై అవగాహన

ఎలిగేడు: మండల కేంద్రంలోని లలితపల్లిలో రైతులకు సింజెంట కంపెనీ ఆధ్వర్యంలో పంటల్లో తెగులు, పురుగు మందలు నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కంపెనీ ఎఫ్ఎంఎం మృదుల, డిస్ట్రిబ్యూటర్ కొెట్టి రాఘవేంద్ర మాట్లాడారు. పంటల్లో సస్యరక్షణ చర్యలు, తెగులు, దోమ, పురుగులు నివారించేందుకు యాజమాన్య పద్ధతులలో వాడే విస్టోరియాప్రో, సెగురిస్ ఏవో వంటి తెగులు, దోమ మందులను వాడుతూ పెట్టుబడి తగ్గించుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. సదస్సులో కంపెనీ ప్రతినిధులు ఎం.తిరుపతిరావు పాల్గొన్నారు.

• రైళ్ల పొడగింపుపై ఏడీఆర్‌ఎంకు వినతి

రామగుండం: బల్హార్షా–కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య నడిచే బల్హార్షా ప్యాసింజర్‌ను సికింద్రాబాద్ వరకు పొడగించాలని డీఆర్‌యూసీసీ ప్రతినిధి అనుమాస శ్రీనివాస్ కోరారు. శుక్రవారం సికింద్రాబాద్ అదనపు రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణన్‌కు పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి నిత్యం వేలాది మంది హైదరాబాద్‌కు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తారని, ప్రతీరోజు ఉదయం భాగ్యనగర్ తర్వాత మూడు గంటల వ్యవధిలో హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు నడిపించాలని కోరారు.

• ఇంటింటా జ్వర సర్వే

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో శుక్రవారం ఇంటింటా వైద్యసిబ్బంది సర్వే చేశారు. కొలనూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ శంజనేష్ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే చేసి జ్వరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేయనున్నట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

• టీబీజీకేఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

యైటింక్లయిన్‌కాలనీ: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎండీ బలరాంకు శుక్రవారం మెమోరాండం ఇచ్చేందుకు హైదరాబాద్‌కు బయలుదేరిన టీబీజీకేఎస్ ఆర్జీ–2 ఏరియా నాయకులను గోదావరిఖని టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాపాలన పేరిట ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణిలో లాభాల వాటా కోసం సీఎండీని కలవడానికి వెళ్తున్న తమను అరెస్ట్ దారుణమన్నారు. అరెస్ట్ అయిన వారిలో టీబీజీకేఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, బేతి చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌రెడ్డి ఉన్నారు.

• మహిళలకు కోలల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం, ఊశన్నపల్లిలో గురువారం సుమారు 400 మంది మహిళలకు మాజీ ఎంపీపీ బాల మల్లీశ్వరి కోలలు పంపిణీ చేశారు. బాల సోదరులు సమ్మయ్య, శివప్రసాదులు, నాయకులు కూస సతీశ్, చీర ఓదెలు, చీర్లంచ రవి, నోముల కిరణ్, మేడి అశోక్‌గౌడ్, ముస్కు మధుకర్, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, రాజ్‌కుమార్, రాజేశ్, నరేశ్, సంపత్‌కుమార్, నోముల శ్రీనివాస్, గాజుల రాజేందర్, రామన్న, కట్టయ్య పాల్గొన్నారు.

• పెద్దపల్లిలో ఏసీబీ ఆఫీసు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో అవినీతి నిరోధక శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జూపతి రాజేశ్ కోరారు. శుక్రవారం ఆయన కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఏసీబీ ఆఫీసు అందుబాటులో లేక సామాన్యులు కరీంనగర్‌కు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రతీ ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఏసీబీ ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని విన్నవించారు.


• ట్రినిటీలో బతుకమ్మ వేడుక

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి బీఎడ్, డీఎడ్ కాలేజీలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మమతారెడ్డి పాల్గొని బతుకమ్మ ఆడారు. ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతితో పాటు రజనీ, జయపాల్, దిలీప్‌శర్మ, హరి, మధుకర్, తిరుపతి, రమేశ్, అనురాధ, సుజాత, శారద పాల్గొన్నారు.

• పాఠశాలల్లో టీచర్ల సంఖ్య పెంచాలి

ధర్మారం: ప్రభుత్వ పాఠశాలలో నిబంధన ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీగౌడ్ డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండల కేంద్రం శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ మురళి, ఆర్థిక కార్యదర్శి మల్లారెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి నూతిమల్లన్న, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి పులి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సముద్రాల ప్రవీణ్‌కుమార్, మల్లారెడ్డి, మోతిలాల్‌నాయక్ ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

సింగరేణి లాభాల ప్రకటనలో జాప్యం



ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

రామగిరి: సింగరేణి సంస్థ కుట్రపూరితంగానే లాభాలు ప్రకటించడం లేదని, కార్మికులకు 35శాతం లాభాల వాటా ప్రకటించాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు డిమాండ్ చేశారు. ఆర్జీ–3 బ్రాంచ్ సెక్రటరీ ఎం.రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సీఎండీ స్ట్రక్చరల్ సమావేశాల్లో ఒప్పందం కుదుర్చుకున్న అగ్రిమెంట్లకు సంబంధించి సర్క్యులర్ జారీ చేయాలన్నారు. అనంతరం ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, నాయకులు డి.టీ.రావు, గంగాధర్ పాల్గొన్నారు.